

రామ విజేతా ఫిలింస్

రామాలయం

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం

నిర్మాత

కథారధికులు

జగ్గయ్య - జమున
శోభన్‌బాబు - విజయనిర్మల
చంద్రమోహన్ - సూర్యకాంతం
ప్రభాకరరెడ్డి - రోజారమణి
రాజబాబు - పుష్పకుమారి
నాగయ్య - కళ్యాణి
అల్లు రామలింగయ్య - రాజేశ్వరి
రమణారెడ్డి - కనకదుర్గ
బాలకృష్ణ - లకనం
సీతారాం - రామచంద్

ఇంకా....

సీతాదేవి - జోగేశ్వరరావ్ - ఏచూరి
జయరామరెడ్డి

పంపిణీదారులు :-

ఆంధ్ర : జ్యోతి
నైజాం : ఉషా
సీడెడ్ నవభారత్

...పాటల పుస్తకం వెల : పది పైసలు

రామాలయం

(కథాసంగ్రహం)

రామయ్య రామభక్తుడు, సౌజన్యమూర్తి, మంచికి మారుపేరు. జానకి అతనికితగ్గభార్య.

గోపి రామయ్య తమ్ముడు. కోపిష్టి, ఆవేశపరుడు. రాధ గోపి భార్య, శాంతమూర్తి.

జానకి, రాధ తోటికోడళ్ళయినా అక్కా చెల్లెళ్ళకన్న మిన్నగా ఉంటూవుంటారు.

రామయ్య, గోపిల ముద్దులచెల్లెలు చిన్నమ్మ. జమీందారు రాయుడు విషయలోలుడు, కాకాప్రియుడు. ఎప్పుడూ తనచుట్టూ దుష్టచతుష్టయం ఉంటారు. వాళ్ల పట్టే కాకావేడికి చేతులు కాచుకుంటూ మురిసిపోతూ ఉంటాడు.

రామయ్య పెద్దలు ఆ వూరిలో రామాలయాన్ని కట్టిస్తే రాయుడి తాతలు, దేవుడికి పొలాలనిచ్చారు. ప్రతిసంవత్సరం రామాలయంలో రామయ్య, జానకి పీటలమీద కూర్చుని సీతారాముల కళ్యాణం జరిపిస్తారు. ఆ వూరి జనం విపరీతంగావచ్చి రామయ్యను, రామయ్య కుటుంబాన్ని వేనోళ్ళ పొగుడుతారు. ఈ పొగడ్తలు రాయుడికంటె కాకారాయుళ్లకే ఎక్కువ అవమానంగాతోచి రాయుణ్ణి తమస్వార్థంకోసం రెచ్చగొడతారు.

చిన్నమ్మ పెళ్లి వైభవంగా జరిపించాలని కలలుకంటూ ఉంటాడు రామయ్య.

ఆ వూరిపెద్ద భూషయ్యద్వారా కాకినాడలో మంచిసంబంధమున్నదని తెలుసుకుని పెళ్లివారిని పెళ్ళిచూపులకు రమ్మని కబురు పెడతాడు రామయ్య.

పెళ్లికొడుకు చంద్రం, అతనితల్లి కాంతమ్మ వచ్చారు. పదివేలు కట్నం లాంఛనాలు, చంద్రం చదువునిమిత్తం నెలనెలా రెండువందలు డబ్బు కావాలంది.

తనకుమించిన భారమైనా చెల్లెలు సుఖంకోసం షరతులన్నీ ఒప్పుకొని లింగంద్వారా రాయుడివద్ద అప్పుతీసుకుని చెల్లెలిపెళ్లి వైభవంగా జరిపించి అత్తవారింటికి భారంగా పంపించాడు రామయ్య.

ఒకరోజున రామాలయానికివచ్చి స్త్రీజనాన్ని గేలిచేస్తున్న రాయుడిని తప్పని వారించాడు పూజారి. రాయుడు పూజారి మాటను లెక్కచేయలేదు సరిగదా, అతనిని దూషించి గర్భగుడిలో దీపానికి సిగరెట్ వెలిగించడానికి పోతుంటే యిదిచూస్తున్న రామయ్య ఓర్చుకోలేక రాయుణ్ణి వెనక్కిగెంటివేశాడు. పదిమందిలో వెనక్కిపడ్డ రాయుడు అవమానభారంతో రామయ్య ధాన్యం కుప్పలు తగులబెట్టిస్తాడు.

కాలిపోతున్న కుప్పల్ని ఆర్పడానికి బదులు ఆజ్యంపోసి గోపీని మరింత రెచ్చగొడతాడు లింగం. దాని ఫలితంగా అన్నదమ్ములమధ్య కలతలురేగి రెండుకాపురాలవుతాయ్ !

రామయ్యను ఆర్థిక యిబ్బందులు ఒకవైపు, చిన్నమ్మ అత్తగారికి నెలనెలాపంపే డబ్బుఒత్తిడి మరొకవైపు రోజురోజుకీ క్రుంగదీస్తున్నాయ్! అలాంటి నిస్సహాయ పరిస్థితిలో ఎవరో వేసిన నిందవల్ల జానకిని అనుమానించి యింటిలోనుంచి వెళ్ళిపొమ్మంటాడు రామయ్య.

విధిలేక యిల్లువిడిచి వెళ్లిపోయిన జానకి గోదావరి గట్టున స్పృహతప్పి పడిపోతుంది. గోదావరి రేవుని విలాసకేంద్రంగా మార్చుకున్న రాయుడు జానకిని చూసి మురిసిపోయి లాంచీలో ఎక్కించుకుని వెళ్ళిపోతూ ఉంటాడు. స్పృహవచ్చిన జానకిని బలాత్కరించబోతాడు రాయుడు. జానకి తప్పించుకుని గోదావరిలోపడి మునిగిపోతుంది. జానకి వెళ్ళినతర్వాత నిజం తెలుసున్న రామయ్య దిగులుతో కృంగిపోతాడు.

తన వదినగురించి ఏమైనా సమాచారం తెలుస్తుందేమోనని రాయుడు భవనానికి వెళ్లిన గోపి, రాయుడు బృందం జానకి గురించి చెడుగా మాట్లాడ్డం విని గుడితాళపుచేతులు విసిరికొట్టి వచ్చేస్తాడు.

పరివర్తన చెందిన గోపి అన్నకూ, తనకూ మధ్యగాఉన్న అడ్డును తొలగించి రామయ్యను కల్సుకుని క్షమార్పణ కోరుకుంటాడు. ఇంతలో పోలీసులువచ్చి ఆలయంలో ఆభరణాలు పోయాయని రాయుడు వేసిన నిందపై గోపీని అరెస్టుచేసి తీసుకవెళతారు.

అప్పటికే జీవితంలో దెబ్బతిన్న రామయ్యను ఈ సంఘటన మరింత కృంగదీస్తుంది. ఆనందంతో కళకళలాడవలసిన యిల్లు శోక సముద్రంలో మునిగిపోతుంది. రామయ్య పరిస్థితి గురించి జానకి ఆత్మ హత్యను గురించి రాధ రాసిన ఉత్తరాన్ని అందుకున్న చంద్రం కదిలి పోతాడు. చిన్నమ్మ కంగారుపడుతుందన్న ఉద్దేశంతో ఆమెకు చెప్పకుండా రామయ్యవద్దకు తీసుకవస్తాడు. అన్నయ్య దీనావస్తనుచూసి, వదిన ఆత్మహత్య గురించి తెల్సుకున్న చిన్నమ్మ అన్నయ్య మనశ్శాంతికోసం తీర్థయాత్రలకు బయల్దేరింది.

... తాను చేయని నేరానికి విధి విధించిన శిక్షకు జానకి ఎంతవరకు బాధ్యురాలు ?

... ఎల్లప్పుడూ శ్రీరామచంద్రుణ్ణే కొలిచిన రామయ్యకు మనశ్శాంతి ఎలా గలిగింది ?

.... జైలుకెళ్ళిన గోపి ఎలా విడుదలయ్యాడు ?

.... సుఖసంతోషాలతో తులతూగే రామయ్య కుటుంబం చివరకు ఎలా కలిసిందీ తెలుగు జాతీయత వెల్లివిరిసేటట్లు చిత్రీకరించిన రామా లయాన్ని మీరూ, మీ పిల్లలూ కల్సి మనసారా మంచి చిత్రాన్ని చూశామన్న తృప్తితో యింటికి వెళ్లండి — మళ్ళీ రండి !

—పాటల పుస్తకం వెల : పది పైసలు

* పాటలు *

పాట 1

రచన : దాశరథి   పాడినవారు : ఘంటసాల బృందం

జగదభిరామా । రఘుకులసోమా ।
శరణము నీయవయ్యా । కరుణను జూపవయ్యా ।

కౌశికు యాగము కాచితివయ్యా ।
రాతిని నాతిగ జేసితివయ్యా
హరువిల్లు విరచి మురిపించి సీతను
పరిణయమాడిన కళ్యాణరామా   ॥శరణం॥

ఒకటే బాణం ఒకటే మాట
ఒకటే సతియని చాటితివయ్యా
కుజనులనణచీ సుజనుల బ్రోచే
ఆదర్శమూర్తివి నీవయ్యా

జయజయరామ్ – జానకిరామ్
పావననామ్ – మేఘశ్యామ్

కానలకేగీ కాంతనుబాసి
ఎంతో వేదన చెందితివయ్యా
అంతేకానీ చింతలనెన్నో – ఎంతగ ఓర్చావు రామయ్యా

పాట 2

రచన : శ్రీశ్రీ   పాడినవారు : ఘంటసాల & పార్టీ

మముగన్న తల్లిరా భూదేవి
మాపైన దయచూపు శ్రీదేవి
శ్రీదేవి భూదేవి తోడుగా వుంటే
ఏ దేశమేగినా ఎదురేమి లేదురా

నదులు గలగలమంటు పదము పాడుతువుంటె
నాగేలు భూమిపై నాట్యమాడుతువుంటే
పచ్చ పచ్చనిపైరు పడి ఒరుగుతువుంటే
మనసు ఉప్పొంగురా మనకు లోటేమిరా
సొంత లాభానికి పరుల దోపిడిచేయు
సంపాదనకు యింక చోటులేదు
పదిమందితో కలిసిమెలిసి వుండకపోతే
ఎంతవాళ్ళకుగూడ బ్రతుకులేదు
రైతు లోకం అంత కళ్ళు తెరిచిందిరా
రాజ్యాలనే తల్లకిందు చేసుందిరా

పాట 3

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : జానకి, జిక్కి

చిన్నారి మరదలికీ పెళ్లవుతుంది
చిట్టెమ్మ త్వరలో ఇల్లాలవుతుంది
ముత్యాల పందిట – రతనాల ముంగిట
ముద్దులగుమ్మకు ముకుతాడు పడుతుంది
నా బుగ్గ గిల్లిన పిల్ల । ఓయమ్మా
నా కొంగులాగిన పిల్ల । ఓయమ్మా
స్నానాల గదిలోన । నేనున్న సమయాన
చిన్నకృష్ణునిలాగ చీరెలెతుకుపోయిన పిల్ల
అమ్మకచెల్ల । అమ్మో ఏం పిల్ల ?
ఈ బుల్లెమ్మ బుగ్గలు చిదిమీ
చలచల్లంగ కౌగిట అదిమీ
దారికి తెచ్చే చినవాడు వారంలోగా వస్తాడు
మొన్నమొన్నటిదాకా । ఓయమ్మా
వోణీలెరుగనిదమ్మ । ఈ బొమ్మా
పెళ్ళిమాసంటేనే తుళ్లి తుళ్లి పడుతుంది

వున్నమాటన్నామని ఉలికి ఉలికి చూస్తుంది
అమ్మకచెల్ల । ఎన్నాళ్ళీసిగ్గు
ఆ మూడుముళ్లు పడగానే తన ముద్దులన్నీ తీరగానే
ఏడాదికె ఒక పాపను ఎత్తుకునే వస్తుంది
అది ఆడపిల్లే అవుతుంది-మా బుజ్జిగాడి పాలవుతుంది

పాట 4

రచన : దాశరథి పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి బృందం

ఎవరికి దొరకని ఈ అందం
ఎదురుగ నిలిచెను నీకోసం
నాతో రావోయ్ _ నీదేలేవోయ్
మితిమీరిన హాయిని అందిస్తానోయ్
వయసులోని ఒడుపులన్నీ నీకే చూపుతా
పెదవిలోని మధువులన్నీ నీలో నింపుతా ।
మురిపించే సరాగాల బులిపించే విలాసాల
ఊరించే ఊయెలలూగిస్తానోయ్
భోగమందు నిన్ను మించే మొనగాడెవడులే
సరసమందు నిన్ను గెలిచే జతగాడెవడులే
నీలోనే మజావుంది _ నీతోనే ఖుషీఉంది
నీ చేతికి అందనిదింకేముంది

పాట 5

రచన : డా॥ సి. నారాయణరెడి పాడినవారు : S. P. బాలసుబ్రహ్మణ్యం
రమణ

అతడు : ఎందుకు బిడియం చిట్టెమ్మా ।
నా సంటిట చేరవె చిన్నమ్మ ।

ఆమె : వస్తుందేమో అత్తమ్మ
భయమేస్తుంది నాకేమొ అమ్మమ్మ

అతడు : ఇంటెనక చిన్న తోటుంది
మరుమల్లె పొదచాటు మాటుంది
సమయం కుదిరింది । సరదా పెరిగింది
తుంటరి మనసేమొ తొందరచేసింది

ఆమె : కొమ్మలు చూస్తాయి - తుమ్మెదలు చూస్తాయి
అది తలుచుకుంటె నా కసలే సిగ్గేస్తుంది

అతడు : తీయని నీ నవ్వు విరిసింది
అది యీ యింట సిరులెన్నో కురిసింది
ఎంతగా చూస్తున్నా ఏకంగాఉన్నా
రోజూ నీ అందం రోజాలాగుంది

ఆమె : ఆరని వలపుంది తీయని మనసుంది
అది చెపుదామంటే ఎద జల్లుమంటుంది

పాట 6

రచన : ఆరుద్ర

పాడినవారు : S. P. బాలసుబ్రహ్మణ్యం
ఎల్. ఆర్. ఈశ్వరి

అతడు : ఇలా ఇలా రాయె నిన్నిడిసీ నేనుండలేనె
అలాంటిలాంటోణ్ణా ఓయబ్బో సరుకుణ్ణోణ్ణి

ఆమె : సాలు సాలు పోరా నీ సరుకు నకిలీ సరుకు
పేరుకేమొ మంత్రి - నీ పనులే శానాకంత్రి

అతడు : ఎంత పెద్ద బుర్రయినా - ఈడి ముందు వొంగాలె
ఎసుమంటి పిలకయినా ఈ సేతికి సిక్కాలె

ఆమె : ఈ ఊకదంపు ఆపు నీ బూకరింపులాపు
ఆ కొంటిసూపులాపు అహా లేస్తుందిర టాపు

అతడు : కడవంతటి గుమ్మడికాయ కత్తికేమొ లోకువ
గరానా మొనగాణ్ణి నీకు నేను లోకువ

ఆమె : సొరకాయ కోతలేల సోగ్గాడి పోజులేల
సరసమాడవస్తే ఈ సతాయింపు గొప్పలేల

అతడు : ఎందుకమ్మ తంట నీ కేల వాళ్లమంట
అహ నువ్వు నేను జంట ఇక పండుతుంది పంట

ఆమె : మనసెపుడో యివ్వకుంటె మాట్లాడను నేను
పోసుకోలు హస్కుకన్న పోట్లాటే మేలు

పాట 7

రచన : ఆరుద్ర పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి బృందం

మదనా !
మదన మదన మదన మదనయనుమను
వదలలేక వాని వలలో చిక్కితి
తాళలేనే ఓ యమ్మలారా
తాళలేనే నే తాళలేనే ఓ యమ్మలారా !
ఇందరిలోన నా నాధుడేడే
మదన గోపాలా విరహతాపాలా
గోపాలా ! కోపాలా నాపై కోపాలా
గో ... గో.... గో .... గోపాలా !
కో ... కో కో .... కోపాలా !
కం .... కం .... కమ్మగ
రం .... రం ... రమ్మన
ము .. ము .. ము ముద్దుగ
ద ... ద ... ద దయరాదా ॥గో॥
నిన్ను చూచా - ఛ - ఛ - ఛ
మనసు యిచ్చా - ఛ - ఛ - ఛ
ఆశతీరా ఏలుకోరా
జాలమేరా రం-రం-రం
గో... గో ... గో గోపాలా

కళా రధికులు

కథ, సినిమా రూపకల్పన :	కె. బాబూరావు
మాటలు :	పినిశెట్టి
పాటలు :	దాశరధి, సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు
సంగీతం :	ఘంటసాల
ప్లేబాక్ :	ఘంటసాల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, యస్. జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి, జిక్కి, రమణ
ఫొటోగ్రఫి :	మాధవ బుల్ బులె
కళ :	ప్రభాకర్
నృత్యం :	రాజు, శేషు
కూర్పు :	ఆర్. హనుమంతరావు
మేకప్ :	భద్రయ్య, భక్తవత్సలం, అప్పారావు, జె. మాధవరావు, సి. మాధవరావు, కృష్ణ
దుస్తులు :	వి. వెంకట్రావ్, వి. సాయిబాబ
సిరచిత్రాలు :	మోహన్‌జీ జగన్‌జీ (మోహన్ బ్రదర్స్)
ప్రెస్ పబ్లిసిటీ :	జోతీ పబ్లిసిటీస్
పబ్లిసిటీ డిజైన్స్ :	స్టూడియో 'కేతా'
రికార్డింగ్ :	శివరావు (విజయా) రామారావు (భరణి)
పాటల రికార్డింగ్ :	వి. శివరాం (వాహిని) స్వామినాథన్ (విజయా గార్డెన్స్)
ప్రాసెసింగ్ :	వాహిని
స్టూడియోస్ :	విజయా, భరణి, శారద
అవుట్ డోర్ యూనిట్ :	సావిత్రి ప్రొడక్షన్స్
రీరికార్డింగ్ :	విజయా గార్డెన్స్
స్టంట్స్ :	రాఘవులు & పార్టీ
సహకార దర్శకులు :	సి. నాగేశ్వరరావు, బి. ఎ., బి. ఎన్. ఆర్.
సహాయ దర్శకుడు :	కె. రామ్‌సూరి

కమలేంద్ర ప్రెస్ – విజయవాడ–3.

